


# కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక :192 | మంగళవారం 15 జులై 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695





## నీరు తేవడమంటే..
# గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదు

- పదేళ్ల పాలనలో తుంగతుర్తికి నీరు ఎందుకు తేలేదు ?
- బీఆర్ఎస్ హయాంలో బెల్ట్ షాపులు తెరిస్తే.. మేం రేషన్ షాపులు తెరిచాం
- రేషన్ కార్డు.. పేదవాడి ఆత్మగౌరవం
- వ్యవసాయం దండగ కాదు.. పండగ
- కాళేశ్వరం కూలేశ్వరం అయ్యింది
- దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నాం
- తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా అందించాం
- నాడు గంజికి లేని నేత నేడు బెంజి కార్లలో తిరుగుతున్నాడు
- తుంగతుర్తి తిరుమలగిరి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

**న్యూస్ డెస్క్, 14 జులై (కెరటం న్యూస్):** మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు సీఎం రేవంత్ రెడ్డి. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని ఉద్దేశిస్తూ సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ చురకలంటించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఏ ఒక్కరికీ రేషన్ కార్డు ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వ పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, రూ.34.20 కోట్ల విలువైన పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వలేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు.

## మహిళలు ఆర్థికంగా ఎదిగాలి ఆత్మగౌరవంతో జీవించాలి
### డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క



## జర్నలిస్టుల ఇళ్లస్థలాలకు సత్వర పరిష్కారం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డుల జారీ
- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కట్టుబడి ఉంది
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- టియుడబ్ల్యూ జే టీజేఎఫ్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి కి వినతి



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఎందుకు ఆమోదించడంలేదు
### : మంత్రి పొన్నం



**న్యూస్ డెస్క్, 14 జులై (కెరటం న్యూస్):** తెలంగాణ బీజేపీ నేతలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలకు పొన్నం కౌంటరిచ్చారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి వచ్చే నిధులను ఆయనే ఆపుతున్నారని ఘాటు విమర్శలు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'కాంగ్రెస్ పార్టీ బీసీల చాంపియన్. గుడ్డుకు వెంట్రుక కట్టే పని పెట్టుకోవద్దని బీజేపీ నేతలకు విజ్ఞప్తి చేస్తున్నాం. బీజేపీ నేతలు అరవింద్, బండి సంజయ్, ఈటల రాజేందర్, లక్ష్మణ్, కృష్ణయ్య బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలపాలని కోరుతున్నాం.

## బీఆర్ఎస్ హయాంలో దొడ్డు బియ్యం కోళ్ల ఫాంలకు, బీర్ల కంపెనీలకు వెళ్లేవి: మంత్రి ఉత్తమ్



**న్యూస్ డెస్క్, 14 జులై (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ ద్వారా ఇచ్చిన దొడ్డు బియ్యం 80 శాతం వృథా అయ్యేవని మంత్రి ఉత్తమ్ కుమారర్ రెడ్డి అన్నారు. దొడ్డు బియ్యం కోళ్ల ఫారాలకు, బీర్ల కంపెనీలకు వెళ్లేవని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పథకం తీసుకొచ్చిందనీ.. ఇది చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి తిరుమల గిరిలో రేషన్ కార్డుల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

## కృష్ణా నదీ నీటిని సమృద్ధిగా వినియోగానికి చర్యలు
### డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొంగులేటి



# కాంగ్రెస్ కుట్రలు ఛేదిస్తాం..



**న్యూస్ డెస్క్, 14 జులై (కెరటం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి ఫైర్ అయ్యారు మాజీ మంత్రి కేటీఆర్ . సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందిస్తూ.. కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా చేసిన సర్కార్ నిర్లక్ష్యం వల్ల కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని మండిపడ్డారు.

- రైతన్నల కోసం పోరాడుతాం: కేటీఆర్
- కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉన్నా కాంగ్రెస్ నిర్లక్ష్యం
- బీఆర్ఎస్ పాలనలో పండగ చేసిన వ్యవసాయాన్ని కాంగ్రెస్ దండగ చేసింది
- బిందెలు మోస్తున్న మహిళలు, ఇందిరమ్మ రాజ్యంలో “బిందె” సేద్యమా?
- మేడిగడ్డ వద్ద పిల్లర్లు రిపేర్ చేయించే సత్తా లేదా?
- రైతుల కన్నీళ్లు కాలువల నీళ్లైపోయాయి – సాగునీటి సమస్యపై కేటీఆర్ ఆగ్రహం

## మావోయిస్టులకు మరో దెబ్బ..
### ఐదుగురు లొంగుబాటు



**న్యూస్ డెస్క్, 14 జులై (కెరటం న్యూస్):** ములుగు జిల్లా పోలీసులు , సీఆర్పీఎఫ్ బలగాలు సంయుక్తంగా అమలు చేస్తున్న “పోరు కన్నా ఊరు మిన్న – మన ఊరికి తిరిగి రండి” అనే అవగాహన కార్యక్రమం విశేష ఫలితాలను ఇస్తోంది. ఈ ఉద్యమ ప్రభావంతో నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఐదుగురు సభ్యులు సోమవారం జిల్లా ఎస్పీ శబరీష్ సమక్షంలో లొంగిపోయారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యం
### కాంగ్రెస్ ప్రభుత్వంపై రాష్ట్రంలో అసంతృప్తి
### : బీజేపీ అధ్యక్షుడు రామచందర్



**న్యూస్ డెస్క్, 14 జులై (కెరటం న్యూస్):** తెలంగాణలో భాజపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కార్యకర్తలు విజయ సంకల్పం తీసుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా చౌటుప్పల్‌కు వచ్చిన ఆయనకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. అనంతరం నిర్వహించిన సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు.

## దేశానికే ఆదర్శంగా
### తెలంగాణ అంగన్‌వాడీ కేంద్రాలు



**న్యూస్ డెస్క్, 14 జులై (కెరటం న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు తెలంగాణ అంగన్ వాడీ కేంద్రాలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మంత్రి సీతక్క అన్నారు. పోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మిషన్ మోడ్ లో పని చేస్తున్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్ వాడీ సేవల బలోపేతం, చిన్నారులలో పోషకాహార మెరుగుదల, మహిళా స్వయం సహాయక బృందాల భాగస్వామ్యం వంటి అంశాలపై రాష్ట్ర స్థాయి సమావేశం బేగంపేట టూరిజం ప్లాజాలో సోమవారం జరిగింది.

## కడుపు నిండా అన్నం పెట్టలేని పరిస్థితిలో
# కాంగ్రెస్ పాలన - హరీష్ రావు



**న్యూస్ డెస్క్, 14 జులై (కెరటం న్యూస్):** గురుకులాల్లో వరుసగా చనిపోతున్న విద్యార్థుల వార్తలు విని ఊళ్లలోని తల్లిదండ్రులు భయపడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆవేదన చెందారు. ఈ మేరకు ఆయన సోమవారం ఎక్స్ వేదికగా ఒక ప్రకటనలో తెలిపారు. హన్మకొండ ధర్మసాగర్ మండలం కరుణాపురం మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల కళాశాలలో విద్యార్థి మృతి చెందిందని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట బీసీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని పేర్కొన్నారు. నల్గొండ జిల్లా దేవరకొండ ఎస్టీ బాలికల గురుకులంలో ఫుడ్ పాయిజన్, 15 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలు అయ్యారని వెల్లడించారు. మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం బీసీ గురుకులంలో పురుగులన్నం మాకొద్దు అంటూ విద్యార్థులు రోడ్డెక్కారని వివరించారు. 20 నెలల కాంగ్రెస్ పాలనలో 93 మంది విద్యార్థులు మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. గురుకులాల్లో జరుగుతున్న ఈ మరణ మృదంగానికి ఎవరు బాధ్యులు? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించరు. గురుకులాల ఖ్యాతి నానాటికీ దిగజారుతున్నదంటే దానికి కారకులు ఎవరు రేవంత్ రెడ్డి? అంటూ నిలదీశారు.

## జర్నలిస్టుల ఇళ్లస్థలాలకు సత్వర పరిష్కారం

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డుల జారీ**
**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కట్టుబడి ఉంది**
**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**టియుడబ్ల్యూ జే టీజేఎఫ్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి కి వినతి**



**ఖమ్మం బ్యూరో, 14 జులై (కెరటం న్యూస్):** ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ఆధ్వర్యంలో సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, తదితర సమస్యలను యూనియన్ నాయకులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ ఖమ్మంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అంశం చాలా ప్రాముఖ్యమైనదని, ఈ సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని, ఎవరు కూడా అధర్య పడాల్సిన అవసరం లేదని, రాష్ట్రవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) జాతీయ నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వెలుగు ప్రశాంత్ రెడ్డి, ఆర్ టి వి ఉదయ్, టి. ఎస్.చక్రవర్తి , సీనియర్ నాయకులు రామ్ శెట్టి విజేత, మందుల ఉపేందర్,హరీష్, శ్రీధర్ శర్మ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి ఉపాధ్యక్షులు ముత్యాల రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యల్లమందల జగదీష్, కర్రిష అశోక్, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, నాయకులు మూల జీవన్ రెడ్డి, మెట్రో వెంకటరెడ్డి, పానకాలరావు,అంతోటి శ్రీనివాస్, వెంకటకృష్ణ, మోహన్, గోవిందు, వంగూరి ఈశ్వరి, తిరుపతిరావు, వుల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, ఆర్ టి వి.శేఖర్ , ఎస్.యాదగిరి, డి.సాయి, సీకే న్యూస్ ఉపేందర్, పులి శ్రీను, పెంటి వెంకటేశ్వర్లు, ఈసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, శ్రీధర్, వేణుగోపాల్, పి.వి. సునీల్, సతీష్, సాయి కార్తీక్, గణేష్, మురళి, కళ్యాణ్, నున్న నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యం

రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్‌ను ఎందుకు ఎన్నుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు.

"భాజపా ప్రభుత్వం మాత్రమే తెలంగాణలో స్వర్ణయుగం తెస్తుంది. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో మాత్రమే తెలంగాణ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది. గత భారాస ప్రభుత్వం అవినీతిమయమైంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల్ని ఇబ్బందులు పెడుతోంది. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా భాజపా వైపు చూస్తున్నారు" అని రామచందర్‌రావు అన్నారు.

## కడుపు నిండా అన్నం పెట్టలేని పరిస్థితిలో కాంగ్రెస్ పాలన - హరీష్ రావు

విద్యార్థులకు కడుపు నిండా అన్నం కూడా పెట్టలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో దేశానికే ఆదర్శమైన గురుకులాలు, రేవంత్ పాలనా వైఫల్యం వల్ల నిర్వీర్యం అవుతుండటం దారుణమన్నారు. విద్యా వ్యవస్థ పట్ల కాంగ్రెస్ చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరి వల్ల లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతోందని ఆందోళన చెందారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ.. భావి తెలంగాణ భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం బలిపెడుతోందన్నారు.

నాడు దేశానికి దిక్సూచిలా నిలిచిన తెలంగాణ విద్యావ్యవస్థ.. నేడు దిక్కుతోచని స్థితికి చేరిందని ఆరోపించారు. మాటలే తప్ప చేతలు లేని ముఖ్యమంత్రి నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కావాలి, ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలి? అని ప్రశ్నించారు. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, ఫుడ్ పాయిజన్లు నిరోధించాలని, ఆత్మహత్యలు జరగకుండా తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ హయాంలో దొడ్డు బియ్యం కోళ్ల ఫాంలకు, బీర్ల కంపెనీలకు వెళ్లేవి: మంత్రి ఉత్తమ్

**న్యూస్ డెస్క్, 14 జులై (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ ద్వారా ఇచ్చిన దొడ్డు బియ్యం 80 శాతం వృథా అయ్యేవని మంత్రి ఉత్తమ్ కుమారర్ రెడ్డి అన్నారు. దొడ్డు బియ్యం కోళ్ల ఫారాలకు, బీర్ల కంపెనీలకు వెళ్లేవని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పథకం తీసుకొచ్చిందనీ.. ఇది చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి తిరుమల గిరిలో రేషన్ కార్డుల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.



తెలంగాణ ప్రజలకు ఇవాళ పండుగ రోజు అని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఉగాది నుంచి దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం ఇస్తున్నామని తెలిపారు. గత సర్కార్ దొడ్డు బియ్యం కూడా నాణ్యంగా ఇవ్వలేదని విమర్శించారు. రేషన్ పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టామని తెలిపారు మంత్రి ఉత్తమ్. కాంగ్రెస్ ప్రభుత్వం 10 లక్షల మందికి సన్నబియ్యం ఇస్తోందని చెప్పారు.

కాళేశ్వరం కట్టింది.. కూలింది బీఆర్ఎస్ హయాంలోనేనని మంత్రి ఉత్తమ్ అన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నిరుపయోగంగా ఉన్నాయని చెప్పారు.

## మావోయిస్టులకు మరో దెబ్బ.. ఐదుగురు లొంగుబాటు

లొంగుబడ్డవారిలో ఒకరు ఏరియా కమిటీ సభ్యుడు (ACM) హోదాలో ఉండగా, మిగిలిన నలుగురు మావోయిస్టు పార్టీ కార్యకర్తలుగా పనిచేసినవారు. వీరంతా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా, బీజాపూర్ జిల్లాలకు చెందినవారని పోలీసులు తెలిపారు. లొంగిపోయిన సభ్యుల్లో శ్యామల రాజేష్ @ఇతా (22), కద్తిల్దుమా (20), ఉకే జోగి (18), బొడిశే భీమా @మహేష్ (21), ముచాకి జోగి (16) అనే వాయువకులు, యువతులు ఉన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ శబరిష్ మాట్లాడుతూ, "మావోయిస్టు ఉద్యమం ఆశించిన అభివృద్ధిని ఇవ్వకపోవడం, అడవుల్లో నిరంతరమైన పోలీసుల గస్తీలు, ఆదివాసీ ప్రజల సహకారం లేకపోవడం, ఆరోగ్య సమస్యలు, ఆహార కొరతలు – ఇవన్నీ లొంగుబాటుకు కారణమయ్యాయి" అని వెల్లడించారు. ప్రభుత్వ పునరావాస పథకాలపై నమ్మకం పెరగడంతో వారు శాంతియుత జీవితానికి మొగ్గుచూపారని పేర్కొన్నారు.

లొంగుబడిన వారికి ప్రాథమికంగా రూ.25,000 చొప్పున మొత్తం రూ.1,25,000 నగదు అందజేయగా, హోదాల ఆధారంగా మిగిలిన రూ.6.75 లక్షలు ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలపై ఖాతాల్లో జమ చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. 2025 జనవరి నుండి ఇప్పటివరకు ములుగు జిల్లాలో మొత్తం 73 మంది మావోయిస్టులు లొంగుబడినట్టు ఎస్పీ తెలిపారు. ఇది శాంతి, అభివృద్ధి మార్గంలో ఒక మైలురాయిగా అభివర్ణించారు. "మావోయిస్టు భావజాలం మానుకుని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రభుత్వ పునరావాస పథకాలను ఉపయోగించుకొని స్థిరమైన జీవితం గడపండి" అని జిల్లా ఎస్పీ శబరిష్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ సర్కార్ అంటేనే కర్షకుల ప్రభుత్వం - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**న్యూస్ డెస్క్, 14 జులై (కెరటం న్యూస్):** కాంగ్రెస్ సర్కార్ అంటేనే కర్షకుల ప్రభుత్వం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లాలో పాలేరు జలాశయం నుంచి సాగర్ ఆయకట్టుకు సోమవారం భట్టి విక్రమార్కతో పాటు రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు, ప్రాజెక్టులు అని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని విమర్శించారు. ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే.. కేసీఆర్ పట్టించుకోలేదన్నారు. ఆనాడు తప్పిదాలు చేసిందే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు అని ఆరోపించారు. తప్పులు చేసిన భారత రాష్ట్ర సమితి నేతలు ఇప్పుడు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

తప్పులు చేసింది కేసీఆర్.. మూల్యం చెల్లిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వంకేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని భట్టి అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ . తమ ప్రభుత్వంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా... రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా రైతు పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ , సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైతు భరోసా ద్వారా రైతులకు ఎకరాకు రూ.12 వేలు అందించామని గుర్తు చేశారు. వారి ఖాతాల్లో 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు జమ చేశామన్నారు. సన్నధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో మిగిలిన పంటలకు కూడా ఇస్తామని చెప్పారు.

ప్రతి హామీని నిలబెట్టుకుంటాం..రాష్ట్రంలో 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టుకుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ఢోకా లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శుభసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని చెప్పారు.

2.5 లక్షల ఎకరాలకు సాగు నీరు కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేడు విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు.

## కాంగ్రెస్ కుట్రలు చేధిస్తాం..

ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని దండగ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతులే ప్రశ్నిస్తున్నారన్నారు. రైతులకు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు.

కేటీఆర్ ట్వీట్..'కాలం కాటేయడం లేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం కాటేస్తున్నది. కరువు కాటేయడం లేదు.. కాలువల్లో నీళ్లు వారించకుండా కాంగ్రెస్ కాటేస్తున్నది. కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా కక్షగట్టిన సర్కార్ నిర్లక్ష్యం మూలంగా కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయి. అద్దాలమేడలో ఊరేగుతున్న అబద్దాల కాంగ్రెస్ మూలంగా అంధకారంలో తెలంగాణ రైతన్న ఆందోళన చెందుతున్నాడు. దశాబ్దాల పాలనలో దండగ చేసిన వ్యవసాయాన్ని దశాబ్ద బీఆర్ఎస్ పాలనలో పండగ చేస్తే .. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తిరిగి దండగ చేశారు. కానీ పండగల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఊరేగుతున్నది. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన కాళేశ్వరం నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. దాదాపు ఆరువందల మీటర్ల ఎత్తున ఎగిసిన కాళేశ్వరం నీళ్లు సుమారు 450 కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యాపేట జిల్లాలోని పెన్‌పహాడ్ మండలంలో రావిచెరువు వరకు చేరి రైతుల పొలాలను తడిపిన నీళ్లు నేడెందుకు పారడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. శ్రీరాంసాగర్ కింద 2001లో పూర్తయిన కాకతీయ వరద కాలువ 22 ఏళ్ల తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల మూలంగా 153 కిలోమీటర్లు ప్రయాణించి చివరి ఆయకట్టుకు చేరాయి. కానీ నేడు మేడిగడ్డ మరమ్మతులు చేయకుండా, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోసి సాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా, కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంతో అటువైపు కన్నెత్తి చూడడం లేదు. వ్యవసాయంపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు శిక్ష వేస్తున్నది. కాంగ్రెస్ కుట్రలను చేధిస్తాం. తెలంగాణ రైతన్నలను కాపాడుకునేందుకు నిరంతరం పోరాడతాం' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

ఇందిరమ్మ రాజ్యంలో "బిందె" సేద్యమా?కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం దేవుడెరుగు తాగునీటితోపాటు సాగునీటికి కూడా రాష్ట్రంలోని ఆడ బిడ్డలు బిందెలు మోస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ ఆడబిడ్డల బాధలు తీర్చే సోయి ఈ సీఎం రేవంత్ రెడ్డికి ఎప్పుడొస్తుందోనన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లిలోని రంగధాముని‌పల్లిలో ట్రాన్స్ ఫార్మర్ చెడిపోయి 15 రోజులైనా మరమ్మత్తు చేయించకపోవడంతో వరి పంటలను కాపాడుకునేందుకు బిందెలతో నీళ్లుమోసుకువచ్చిన పొలాల్లో పోస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను కేటీఆర్ ఎక్స్ లో షేర్ చేస్తూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.మంచినీళ్ల కోసం ఆడబిడ్డలు బిందెలు పట్టుకుని అడుగు బయటపెట్టొద్దని కేసీఆర్ గారు సంకల్పిస్తే ఈ ప్రభుత్వం మాత్రం చివరకు మహిళలు బిందెలతో నీళ్లు తెచ్చుకుని వరి నారు కాపాడుకునే పరిస్థితి కల్పించిందని దుయ్యబట్టారు.ఇప్పటికే తాగునీటి కోసం తండ్లాడుతున్న అక్కాచెల్లెళ్లకు ఈ కొత్త కష్టాలేంటని ప్రశ్నించారు.

రిపేర్ చేయించే సత్తా లేదా?ఏడాదిన్నరగా మేడిగడ్డ వద్ద రెండు పిల్లర్లు మరమ్మత్తు చేయడం మీకు చేతకావడం లేదు. చివరికి ట్రాన్స్ ఫార్మర్లు కూడా రిపేర్ చేయించే సత్తా లేదా? అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. సాగునీటి వసతి కల్పించకుండా ఇప్పటికే చేతులెత్తేశారని కనీసం కరెంట్ మోటర్లతో పంట కాపాడుకుందామంటే కూడా ఇన్ని కష్టాలా? బీఆర్ఎస్ హయాంలో పెరిగిన భూగర్భజలాలను వాడుకునే అవకాశం లేకుండా చేయడం దుర్మార్గం కాక మరేంటన్నారు. కళ్లముందే వరినారు ఎండిపోతుంటే తట్టుకోలేక.. బిందెలతో ఆడబిడ్డలు పడుతున్న అగచాట్లు ఈ ముఖ్యమంత్రికి కనిపించడం లేదా? అని నిలదీశారు.

## దేశానికే ఆదర్శంగా తెలంగాణ అంగన్‌వాడీ కేంద్రాలు:



**న్యూస్ డెస్క్, 14 జులై (కెరటం న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు తెలంగాణ అంగన్ వాడీ కేంద్రాలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మంత్రి సీతక్క అన్నారు. పోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మిషన్ మోడ్ లో పని చేస్తున్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్ వాడీ సేవల బలోపేతం, చిన్నారులలో పోషకాహార మెరుగుదల, మహిళా స్వయం సహాయక బృందాల భాగస్వామ్యం వంటి అంశాలపై రాష్ట్ర స్థాయి సమావేశం బేగంపేట టూరిజం ప్లాజాలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీతక్క. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ కు అనుగుణంగా అంగన్ వాడీ సేవలను మరింత మెరుగు పరుస్తామని చెప్పారు.

తెలంగాణ పోషకాహార ప్రణాళిక:

త్వరలోనే తెలంగాణ పోషకాహార ప్రణాళిక రూపొందిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు. పోషకాహార తెలంగాణ నిర్మాణం దిశగా సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో భాగస్వామ్య పక్షాలతో సమావేశం నిర్వహించినట్లు వెల్లడించారు. నిపుణుల అభిప్రాయాలు, అనుభవాల ఆధారంగా పోషణ తెలంగాణ కోసం కార్యాచరణను రూపొందించి అమలు చేస్తామన్నారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అందరూ పాలుపంచుకోవాలని, సమిష్టి కృషితోనే పౌష్టిక తెలంగాణ సాధ్యపడుతుందని తెలిపారు. అంగన్ వాడీ లబ్ధిదారులకు రోజుకు 200 మిల్లీ లీటర్ల పాలు, కిశోర బాలికలకు పోషకాలతో కూడిన పల్లి, తృణధాన్యాల పట్టీలు, వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అంగన్ వాడీ కేంద్రాల్లో పోషకాలతో కూడిన ఎగ్ పంపిణీని నిలిపివేశారని సీతక్క చెప్పారు. నిపుణుల సలహాల మేరకు చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కౌమార బాలికలు అన్ని వయసుల వారికి పౌష్టికాహారం అందించే అంశం పరిశీలనలో ఉందని చెప్పారు. తెలంగాణలో పోషకారలోపాన్ని అధిగమించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

వలస కూలీల పిల్లల కోసం మొబైల్ అంగన్ వాడీ సెంటర్లు

ఇక నిర్మాణ సౌకర్యం లేని ప్రాంతాల్లో మొబైల్ అంగన్ వాడీలను ప్రవేశపెట్టబోతున్నట్లు మంత్రి వెల్లడించారు. నాక్, జేఎన్టీయూ వంటి సంస్థలు మోడల్స్ సిద్ధం చేస్తున్నారన్నారు. హైదరాబాద్ లో వలస కూలీల పిల్లలకు పౌష్టికాహారం అందించేలా మొబైల్ అంగన్ వాడీలను నిర్వహిస్తామన్నరు . వారానికి కనీసంరెండు సార్లు ఆయా ప్రాంతాల్లో పోషకాహారాన్ని అందించనున్నామన్నారు. అంగన్ వాడీ కేంద్రాలను దత్తత తీసుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ఆసక్తి చూపాయని నేపథ్యంలో అవసరమైన ప్రోత్సాహక చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా సీతక్క ప్రత్యేకంగా పోషన్ వాటిక కార్యక్రమం కింద నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా ఆరు రకాల కూరగాయల విత్తనాలతో కూడిన సీడ్స్ కిట్ ను ఆవిష్కరించారు. మొదటి విడతలో 4500 అంగన్ వాడీ కేంద్రాలకు ఈ కిట్లు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఎందుకు ఆమోదించడంలేదు: మంత్రి పొన్నం

తెలంగాణ కుల గణన విప్లవాత్మక నిర్ణయమని స్వయానా వారణాసి ప్రజా ప్రతినిధి (ఆర్ఎస్ఎస్)నేత నాతో అన్నారు. బీజేపీ నేతలు దుర్బుద్దిని వీడండి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.. అంతకంటే ముందు ఇచ్చిన హామీ మేరకు స్పష్టమైన విధానంతో కుల సర్వే నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టం తీసుకొచ్చాం.

చట్టం 3, 4 ప్రకారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. బీజేపీ లక్ష్మణ్ అసహనంతో మాట్లాడున్నారు. రాష్ట్రానికి కేంద్రం నిధులు మీరే ఆపారు. చట్టపరమైన అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని బీసీ రిజర్వేషన్ల బిల్లును ముందుకు తీసుకెళ్తున్నాం. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడకండి. బీసీ రిజర్వేషన్ల పట్ల మాకు చిత్త శుద్ధి ఉంది. రాష్ట్రపతి ఆమోదం పొందించి తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చేలా కేంద్రాన్ని ఒప్పించండి. ఫ్యూడల్ సిద్ధాంతాలతో అడ్డుపడకండి. బిల్లు చట్టబద్ధత కోసం సీఎం రేవంత్, మంత్రులందరం సిద్ధంగా ఉన్నాం.. మీ నాయకులను తీసుకుని రండి ఢిల్లీకి వెళ్దాం.

బీఆర్ఎస్ అధ్యక్ష పదవి, కార్యనిర్వాహక పదవి బీసీలకు ఇవ్వలేరా?. ఆర్డినెన్సు తీసుకొచ్చే అవకాశం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒక్కటే.. దొంగ దొంగ అంటూ డ్రామాలు చేస్తున్నారు. ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కోసం 50 శాతం ఎత్తేసినపుడు.. బీసీ రిజర్వేషన్లు ఎందుకు సాకారం కాదు అని ప్రశ్నిస్తున్నా. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీ అయినా సరే గెలిచేది బీసీ అభ్యర్థి అనే విషయం మరిచిపోకూడదు. బీసీ రిజర్వేషన్లుకు మద్దతు ఇవ్వాల్సిందిగా అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నా' అంటూ వ్యాఖ్యలు చేశారు.

## నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదు



రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డు అంటే పేదవారి ఆత్మగౌరవం.. గుర్తింపు అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. పేదల ఆకలి తీర్చే ఆయుధమే రేషన్ కార్డు అని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు.

రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పామని.. ఈ హామీని తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు.

మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన 18 నెలల కాలంలోనే రూ. 6,500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు.

సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎన్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగుతున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. తెలంగాణలో కొత్తగా 3.58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

కెరటం న్యూస్ | మంగళవారం 15 జులై 2025

# చదువు సంస్కారాన్ని నేర్పుతుంది

**ఉన్నతమైన విద్య ఉపాధి మార్గాలు చూపుతుంది**

**ప్రతిభ కలిగిన పిల్లలను సమాజానికి అందించడమే లక్ష్యం**

**చదవాలి అందరూ ఎదగాలి అనే నినాదం ఫౌండేషన్ లక్ష్యం**

**నాగారం ప్రభుత్వ పాఠశాలలకు..రూ 50 వేలతో నోటు పుస్తకాల పంపిణీ, వంట షెడ్డు నిర్మాణం**

**కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి**

**కొత్తగూడెం, 14 జులై (కెరటం న్యూస్):** సమాజంలో మనిషి మనుగడ కొనసాగాలంటే అది చదువుతోటే సాధ్యమని విలువలతో కూడిన చదువు వ్యక్తి సంస్కారాన్ని నేర్పుతుందని, ఉన్నతమైన విద్య ఉపాధి మార్గాలు చూపుతుందని అందుకు అనుగుణంగా అందరూ చదవాలి అందరూ ఎదగాలి అనే నినాదంతో కొల్లి ఫౌండేషన్ సమాజంలో నిత్యం సహకారం అందిస్తూ ప్రతిభగల విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని అందుకు నిత్యం సిద్ధంగా ఉన్నామని కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి పేర్కొన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పరిధిలోని నాగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.30 వేల ఖరీదైన వంటషెడ్ నిర్మాణానికి కావలసిన నిధులు, మండల పరిషత్ విద్యార్థులకు రూ 20 వేల ఖరీదు తో నోటు పుస్తకాలు కొల్లి ఫౌండేషన్ ద్వారా వితరణగా అందజేశారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పన చౌదరి విద్యార్థులతో మమేకమై చదువుతోపాటు మంచి లక్షణాలను అలవర్చుకోవాలని ప్రతి విద్యార్థికి ప్రతిభ ఉంటుందని ఆ ప్రతిభను సమయానుకూలంగా ప్రదర్శిస్తే అనుకున్న లక్ష్యాలను అవలీలగా సాధిస్తారని ఒక పంతులమ్మగా కల్పనా చౌదరి పాఠశాల విద్యార్థులకు విశదీకరించారు. తాను కూడా ఎంతో కష్టపడి చదువుకుంటూ పలువురికి ఆదర్శంగా నిలిచానని అందుకు అనుగుణంగా విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉంటేనే సమాజం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల మధ్యాహ్న భోజన సహపంక్తి భోజనం చేశారు. క్రమక్రమంగా మారుతున్న సమాజం కోసం ప్రభుత్వ పాఠశాలలు శరవేగంగా అభివృద్ధి చెందాలని నాణ్యమైన విద్య బోధన అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్, సామాజిక సేవకులు ఉపేందర్ నాయక్ మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ వర్గం మధ్యాహ్న భోజన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మల్లన్న పై జరిగిన దాడి బహుజన కులాల పై జరిగిన దాడి



**ఖమ్మం బ్యూరో, 14 జులై (కెరటం న్యూస్):** పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో గోపి వినయ్ అధ్యక్షతన ఖమ్మం జడ్పీ సెంటర్ నందు మల్లన్న పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి కట్ట గాంధీ గారు మాట్లాడుతూ ఇది దుర్మార్గమైన చర్యని బీసీలు చైతన్యమై వాళ్ళరాజ్యం కోసం మాట్లాడుకునే సందర్భంలో ఐక్యమయ్యే సందర్భంలో దోపిడి కులాలన్నీ కవిత రూపంలో మరొక్కసారి ప్రశ్నించే గొంతుక మల్లన్న గొంతును నలిమేసే విధంగా నిన్న మల్లన్న గారి క్యూ న్యూస్ ఆఫీస్ లో ఆ హత్య ప్రయత్నం మన కళ్ళ ముందు కనబడుతుంది. బీసీల కోసం పనిచేసే ప్రతి నాయకుడిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది అన్నారు. పూలే అంబేడ్కర్ అధ్యయన వేదిక నిర్వాహకులు పొడకండి రాంబాబు మాట్లాడుతూ కింది కులాల స్థితిగతులు వారి ఆత్మగౌరవం కోసం వారి రాజ్యం కోసం పనిచేసిన ఎందరో నాయకులను తెలంగాణ గడ్డపై ఈ ఆధిపత్య కులాలు వారి గొంతు వినపడకుండా శాశ్వతంగా బహుజన ప్రజానీకం నుండి దూరం చేసిన చరిత్ర తెలంగాణ గడ్డపై ఉన్నది. అది ఒక మారోజు వీరన్నే కావచ్చు బెల్లి లలిత కావచ్చు. అదే కార్యక్రమాన్ని కవిత రూపంలో ఈ కులాలు తెరా వెనక నుండి నడిపించినట్లుగా నిన్న మల్లన్న గారి పై జరిగిన దాడి మన కళ్ళకు కనపడుతుంది. ఇకనైనా తెలంగాణ గడ్డపై ఉన్న దళిత బహుజన నాయకత్వం ఈ దోపిడీ కులాలు పెట్టుకున్న పార్టీలు వీడి బహుజన కులాలను ఐక్యం చేసి బహుజన రాజ్యం సాధించుకుంటేనే ఈ దాడులు ఆగిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ మహిళా నాయకురాలు హరి నాయుడు, ముదిరాజ్ రాష్ట్ర నాయకులు లింగనబోయిన లక్ష్మణ్, మోకుదెబ్బ అధ్యక్షులు బండి నాగేశ్వరరావు, బీసీ జేఏసీ జిల్లా నాయకులు పెరుగు రమణ, పూలే ఐడియాలజీ జిల్లా నాయకులు పెళ్లూరు విజయకుమార్, బీసీ జేఏసీ జిల్లా నాయకులు చుట్టూ రమేష్, టీవీ రాజు, గన్ను దెబ్బ జిల్లా అధ్యక్షులు సోమరాజు, తండా ఉప్పలయ్య, లక్ష్మి, కంటెస్టింగ్ ఎంపీ దక్కలి సురేష్, తదిరులు పాల్గొన్నారు.

# కృష్ణా నదీ నీటిని సమృద్ధిగా వినియోగానికి చర్యలు

## డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొంగులేటి



**ఖమ్మం బ్యూరో, 14 జులై (కెరటం న్యూస్):** కృష్ణా నది నీటిని తెలంగాణ రాష్ట్రం సమృద్ధిగా వినియోగించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సి.ఎం, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి, కూసుమంచి మండలంలో సోమవారం పర్యటించి, పాలేరు వద్ద పాలేరు రిజర్వాయర్ నుండి నాగార్జున సాగర్ లెఫ్ట్ లాల్ బహదూర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు ఖరీఫ్ సాగుకు సాగు నీటిని విడుదల చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ నాగార్జున సాగర్ జోన్ 2, పాలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు సాగునీరు నేడు విడుదల చేస్తున్నామని అన్నారు. వ్యవసాయ రంగం, విద్యుత్, బహుళ సార్థక ప్రాజెక్టులకు మన ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. గతంలో బీఆర్ఎస్ హయంలో చేసిన అసంబద్ధ చర్యల కారణంగా మనకు నష్టం వాటిల్లిందని, కృష్ణ, గోదావరి నదులలో మన వాటా సాధన, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు వద్ద రాయలసీమ నిర్మాణం వల్ల నాగార్జున సాగర్ ప్రాజెక్టు జోన్ 1, 2 ప్రాంతాలు ఇబ్బందులకు గురి అవుతాయని పదే పదే అప్పటిలో చెప్పినప్పటికి గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ఏపి ప్రభుత్వం శ్రీశైలం నుంచి రోజుకు 11 టిఎంసీల నీరు తరలించేందుకు నిలువ ప్రాజెక్టుల నిర్మాణానికి గత ప్రభుత్వం సహకరించిందని డిప్యూటీ సీఎం ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తూ ముందుకు పోతున్నామని అన్నారు. కృష్ణ నది పై పెండింగ్ ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా,కోయిల్ సాగర్, పాలమూరు రంగారెడ్డి ఎస్.ఎల్.బీ.సీ. వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు నూతనంగా నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు ప్రభుత్వం నిర్మిస్తుందని, కృష్ణా నదిలో వీలైనంత మేరకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

గత ఏడాది వచ్చిన భారీ వరదల కారణంగా పాలేరు లోని నాగార్జునసాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ (యూ.టి) ప్రమాదానికి గురైందని, దీనిని 14 కోట్ల 20 లక్షల రూపాయలతో యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేసి పునరుద్దరణ చేశామని అన్నారు.

రైతులకు సాగునీరు అందించడంతో పాటు రైతులకు 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడి అందించామని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణ మాఫీ, 29 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు 18 నెలల కాలంలో 17 వేల 500 కోట్ల విద్యుత్ సబ్సిడీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ , రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.

రైతు సంక్షేమ కార్యక్రమాల అమలు ద్వారా రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని, మన రాష్ట్రం అన్నపూర్ణగా, విత్తన భా%శీ%డాగారంగా తయారు చేయడం జరిగిందని, 65 శాతం ఆధారపడిన వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. కార్యక్రమంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పాలేరు రిజర్వాయర్ కింద ఉన్న 2 లక్షల 53 వేల ఎకరాల నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేశామని అన్నారు. గత ఏడాది సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాలో అనేక ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని, నాగార్జునసాగర్ ప్రధాన కాలువ, అనేక యూ.టి. లు కొట్టుకు పోయాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరణ చేశామని తెలిపారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని, క్రమ పద్ధతిలో 5 రోజులలో పూర్తి సామర్థ్యంతో నీటి విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. భగవంతుని ఆశీర్వాదంతో కృష్ణ బేసిన్ లో కర్ణాటక, మహారాష్ట్రలలో కురుస్తున్న కుంభవృష్టి వర్షాలతో ముందుగా శ్రీశైలం నాగార్జున సాగర్ రిజర్వాయర్లలో 15 రోజులు ముందుగానే వరద ప్రవాహాలు వచ్చాయని తెలిపారు.

రైతును రాజు చేసేందుకు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఒకే విడతలో రైతు రుణమాఫీ పూర్తి చేసామని, గత ప్రభుత్వం 10 వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తే ప్రజా ప్రభుత్వం ఆ సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల విడుదల చేసిందని అన్నారు. వరి పంటను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తూ సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాళ్ కు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

## జేసికి ఎల్ హెచ్ పీ ఎస్ వినతి



**ఖమ్మం బ్యూరో, 14 జులై (కెరటం న్యూస్):** జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ సోమవారం జాయింట్ కలెక్టర్ కు లంబాడి హక్కుల పోరాట సమితి బి నంగారా బేరి (ఎల్ హెచ్ పి ఎస్ ) రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన చాలా కేసులు నిర్వీర్యం చెందుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ ప్రేరేపిత కేసులు మాత్రం రిమాండ్ వరకు పోతున్నాయని తెలిపారు. అసలైన పేద వర్గాల ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు ఫాల్స్ కేసులుగా పోలీసు అధికారులు తేల్చిపడేస్తున్నారని , విమర్శలు , ఆరోపణలు వస్తున్నాయని వీటిపై దృష్టి సారించి , తగిన న్యాయం చేకూర్చాలని కోరారు. అదేవిధంగా తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన తరహాలోనే వాటిని రెవెన్యూ గ్రామాలుగా ప్రకటించి , తండాల సమగ్ర అభివృద్ధి కోసం నిధులు విడుదల చేసి , ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.యుద్ధ ప్రతిపాదికపై ఈ అంశాలపై దృష్టి సారించి , చర్యలు చేపట్టాలని సూచించారు. వినతిపత్రం సమర్పించిన బృందంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు రవీందర్ , శ్రీనివాస్ , నాగేందర్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల బకాయిలు చెల్లింపుకై మంత్రులకు వినతి



**ఖమ్మం టౌన్, 14 జులై (కెరటం న్యూస్):** మార్చి2024 నుండి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం సత్వరం చెల్లించాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు ఎస్జీపిఎటి జిల్లా యూనిట్ విజ్ఞప్తి చేసింది. గత సంవత్సర కాలంగా రాష్ట్ర వ్యాపితంగా వేలాదిమంది ఉద్యోగ విరమణ చేస్తున్నారని, కాని వారికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన గ్రాట్యుటీ, కమ్యుటేషన్, జీపిఎఫ్, లీవుఎన్ క్యాష్ మెంట్ బకాయిలు కారణంగా ఉద్యోగ విరమణ మొత్తాలు చూడకుండా నే పలువురు పెన్షనర్లు తనువు చాలించారని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జీపిఏటి)తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులుగా సమాజానికి దశాబ్దాల కాలం సేవచేసిన పెన్షనర్ల సమస్యలపట్ల ప్రభుత్వం తక్షణం స్పందించి వారికి చెల్లించాల్సిన బకాయిలు వారివారి ఖాతాలకు జమచేసేలా చర్యలు తీసుకోవాలని ఎస్జీపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్ మంత్రులను కోరారు. మంత్రులను కలసిన ప్రతినిది బృందంలో భాస్కరాచారి, వీరభద్రరావు, మేరిఏసుపాదం, అన్నమ్మ,రాజ్యలక్ష్మి,శాంతయ్య, ప్రసాదరావు, నాగప్రసాద్, మధుకరరెడ్డి, పుల్లయ్య, అప్పయ్య తదితరులు ఉన్నారు.

# త్వరలోనే పెన్షనర్ల బకాయిలు చెల్లింపు

## -మంత్రి తుమ్మల



**ఖమ్మం టౌన్, 14 జులై (కెరటం న్యూస్):** మార్చి 2024 నుండి ఉద్యోగవిరమణ చేసిన పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన చెల్లింపుల ప్రక్రియ ప్రారంభమైనదని, త్వరలోనే పెన్షనర్లకు ప్రభుత్వ చెల్లింపుల సమస్య పరిష్కారమౌతుందని మంత్రి తుమ్మలనాగేశ్వరరావు భరోసా ఇచ్చారు. రాష్ట్ర వ్యాపితంగా2024 నుండి ఉద్యోగ విరమణ చేస్తున్న పెన్షనర్ల బకాయిల గురించి ఆదివారం నాడు ఎస్జీపిఏటి జిల్లా కమిటీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు విజ్ఞాపన అందించగా మంత్రి స్పందించి, ఇది రాష్ట్ర వ్యాపిత సమస్య అని,పెన్షనర్ల సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు ను కలసిన వారిలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జీపీఏటి) ఖమ్మం జిల్లా యూనిట్ అధ్యక్షులు పరిశపుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్ నేతృత్వంలో వీరభద్రరావు, మేరిఏసుపాదం, రహిముద్దీన్, నారాయణ, ప్రసాదరావు, నాగరాజు, నాగప్రసాద్, హమీద్, భాస్కరాచారి, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

# వాస్తు శిల్పి వినోద్ కుమార్ మృతి

## ఎంపీ వద్దిరాజు, సోమేష్ కుమార్ నివాళులు





**హైదరాబాద్ బ్యూరో, 14 జులై (కెరటం న్యూస్):** ప్రముఖ వాస్తుశిల్పి ముద్దు వినోద్ కుమార్ పార్థివదేహాన్ని ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. బంజారాహిల్స్ వెంకటరమణ కాలనీలోని నివాసంలో స్వర్గీయ వినోద్ భౌతికకాయాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి సోమేష్ కుమార్ తదితర ప్రముఖులు సందర్శించి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు, మౌనం పాటించారు.

## సింగరేణి సేవ సమితి ఆధ్వర్యంలో ఆషాడ మాస గోరింటాకు పండగ



**కొత్తగూడెం, 14 జులై (కెరటం న్యూస్):** కొత్తగూడెం 3ఇంక్లైన్ బంగ్లో ఏరియాలోని 3 ఇంక్లైన్ క్లబ్ నందు సింగరేణి సేవ సమితి వారి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఆషాడ మాస గోరింటాకు పండగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి మాట్లాడుతూ.. సేవా మహిళలు, లేడీస్ క్లబ్ మహిళాలందరూ గోరింటాకు పండగ కార్యక్రమం నిర్వహించడం అభినందించదగిన విషయమని, ఆషాడ మాసంలో గోరింటాకును మహిళలందరూ పెట్టుకోవడం మన సంప్రదాయమని, మహిళల సౌభాగ్యానికి, ఆరోగ్యానికి గోరింటాకు మంచిదని భావిస్తారని, అలాగే శరీరంలోని వేడిని తగ్గించడంలోను గోరింటాకు ఎంతగానో తోడ్పడుతుందని, గోరింటాకు పెట్టుకోవడం అలంకారప్రాయమే కాకుండా వారి నమ్మకాలను, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఆషాడంలో ఈ కార్యక్రమమును జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సేవా అధ్యక్షురాలు జి.మధురవాణితో పాటు ఇల్లందు సేవా అధ్యక్షురాలు వి.రమ, పద్మజా కోటిరెడ్డి, కొత్తగూడెం సేవా సెక్రటరీ వై.అనిత, కొత్తగూడెం లేడీస్ క్లబ్ సెక్రటరీ సునీత మురళి, సేవా సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు, అలాగే ఇల్లందు సేవా సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాంగణ నియామకాలలో ముందడుగు..

### 41 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక




**ఖమ్మం ఎడ్యుకేషన్, 14 జులై (కెరటం న్యూస్):** భారతదేశం ప్రపంచ దేశాలకు మేధావులను అందించే కర్మాగారం అని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రముఖ సంస్థ టెక్ స్కై సోమవారం తమ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఎంపిక పరీక్షలలో తమ విద్యార్థులు అసమాన ప్రతిభను కనబరచి 41 మంది ఐ.టి. రిక్రూటర్స్ మరియు బెంచ్ సేల్స్ రిక్రూటర్స్ గా ఎంపికవ్వడం తమకు గర్వకారణమని కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మాట్లాడుతూ అమెరికా వంటి దేశాలకు నిపుణులను ఎగుమతి చేయటంలో తమ వంతు గా కృషి చేస్తున్న టెక్ స్కై సంస్థలో తమ విద్యార్థులు వారధిగా నిలవటం తమపై మరింత బాధ్యతను పెంచిందని వారు అభిప్రాయపడ్డారు. వివిధ దశలలో నిర్వహించిన ఎంపికల పరీక్షలలో మొదట కమ్యూనికేషన్ టెస్ట్లో 64 మంది ఎంపిక అవ్వగా, చివరి హెచ్. ఆర్. రౌండ్లో 41 మంది అర్హత సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు 3 నెలల పాటు శిక్షణలో భాగంగా 2.20 లక్షల రూపాయలు అందుకుంటారని, తదనంతరం 3 లక్షల పై చిలుకు వార్షిక ఆధాయం పొందుతారని వారు తెలిపారు. ఎంపికైన వారిలో యమ్.బి.ఎ. కు చెందిన 9 మంది విద్యార్థులు కాగా మిగిలిన 32 మంది వివిధ విభాగాలకు చెందిన బి.టెక్. విద్యార్థులు ఉన్నారని వారు తెలిపారు. ఖమ్మం ఐ.టి. హబ్లో గత కొన్ని సంవత్సరాలుగా నడపబడుతున్న టెక్ స్కై సంస్థ లో తమ కళాశాల విద్యార్థులు ఎంపిక అవ్వడం, హైదరాబాద్ కు పోటీగా ఎదుగుతున్న ఖమ్మం లో తమ కళాశాల విద్యార్థులు తమకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకోవడం హర్షనీయమని కళాశాల ప్రిన్సిపల్ డా.. జి. రాజ్ కుమార్ తెలిపారు. అమెరికా కేంద్రంగా కలిగి హైదరాబాద్, ఖమ్మం మరియు రాష్ట్రంలో శాఖలు కలిగి ఐటి మరియు నాన్ ఐటి సేవలు అందిస్తున్న టెక్ స్కై తమ కళాశాలను ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఎంపికైన విద్యార్థులు యమ్.యన్.సి. సంస్థలకు దీటుగా సేవలను అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో టెక్ స్కై సీనియర్ హెచ్.ఆర్. యస్. రవితేజ, హెచ్.ఆర్. యన్. దుర్గా ప్రసాద్, ఇమిగ్రేషన్ స్పెషలిస్ట్ టి. నరేష్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా.. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా..జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు అప్పయ్య, సంక్రాంతి చిత్రాలకు అంతర్జాతీయ అవార్డుల పంట



**హైదరాబాద్ బ్యూరో, 14 జులై (కెరటం న్యూస్):** ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ సినీ రచయిత, దర్శకుడు కొత్తపల్లి శేష రచన దర్శకత్వం వహించిన కల్లూరు అప్పయ్య, సంక్రాంతి 2కే 25 చిత్రాలకు ప్రతిష్టా త్మక అంతర్జాతీయ స్థాయి అవార్డులు లభించాయి. కల్లూరు అప్పయ్య, సంక్రాంతి 2కే 25 అనే రెండు చిత్రాలకు గాను ఇంటర్నేషనల్ మలేసియా సినీ అవార్డ్స్ సంస్థ అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ రచయిత అవార్డు, ఉత్తమ దర్శకుని అవార్డు, ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డులు కొత్తపల్లి శేషుకి, ఉత్తమ నిర్మాత అవార్డు ప్రముఖ విద్యావేత్త, మీడియా అధినేత గుజ్జారి శ్రీధర్ బాబుకి, ఉత్తమ నటుడు అవార్డు ప్రముఖ యాంకర్, నటుడు మొగిలి గుణకర్ కి, ప్రముఖ మిమిక్రీ కళాకారుడు నల్లగట్ల కిశోర్ బాబుకి, ఉత్తమ నటి అవార్డులు మహేశ్వరీ నాయుడు, యామిని లకు ప్రకటించారు. త్వరలో సినీ ప్రముఖుల ద్వారా ఈ అవార్డులు విజేతలకు అందజేయనున్నట్లు మలేసియా ఇంటర్నేషనల్ అవార్డు కమిటీ తెలియజేసింది. ఈ సందర్భంగా రచయిత దర్శకుడు కొత్తపల్లి శేషును, నిర్మాత గుజ్జారి శ్రీధర్ బాబు ను, మొగిలి గుణకర్ ను కిషోర్ బాబును, మహేశ్వరి, యామినిలను, కో డైరెక్టర్ రవి తోప్ ను, కెమెరా మెన్ ఉదయకుమార్, చందులను నగరానికి చెందిన పలువురు కళాకారులు, కళా సంస్థల ప్రముఖులు అభినందించారు. తమకు ఈ అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు రావడానికి తమ టీమ్ వర్క్ కారణమని నిర్మాత శ్రీధర్ బాబు, కొత్తపల్లి శేషు మొగిలి గుణకర్, రవితోప్, కిషోర్ తదితరులు అన్నారు. ఈ అవార్డు ల కమిటీ కి ధన్యవాదములు తెలియజేస్తూ త్వరలోనే ఒక పెద్ద సినిమా కి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగాలి

## ఆత్మగౌరవంతో జీవించాలి- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క



**ఖమ్మం (చింతకాని), 14 జులై (కెరటం న్యూస్):** మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సోమవారం చింతకానిలో పర్యటించి రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి. దివ్య, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి మధిర నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, చింతకాని మండలానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చడం కోసం ప్రభుత్వం రెండు కీలక నిర్ణయాలు తీసుకుందని, ఇండ్లు లేని నిరుపేదలు ఉండటానికి వీలు లేదని, ప్రభుత్వ సహకారంతో ప్రతి పేదవాడికి ఇండ్లు ఉండాలని ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టిందని అన్నారు. గత పాలకుల హయాంలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాదయాత్రలో ఇండ్లులేక భయాందోళనలతో గడిపిన ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి దశలో 4 లక్షల 50 వేల ఇండ్లు 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామని, ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రతి వారం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు విడుదల చేస్తుందని ఎక్కడా కూడా నిధుల సమస్య లేదని అన్నారు. గ్రామ పెద్దలను పిలిచి వారి సమక్షంలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావాలని అన్నారు. రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని, 104 చోట్ల యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటుకు మంజూరు చేసుకున్నామని, మహిళల కోసం 6 వేల 632 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వం పునరుద్దరించామని అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఉద్దేశ్యంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల 632 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు. జూలై 12 నుంచి జూలై 21 వరకు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేసి కరెంట్ వ్యాపారం నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని, మధిర నియోజకవర్గంలో 4 ఎకరాల విస్తీర్ణంలో 2 మెగా వాట్ల ప్లాంట్ ఉత్పత్తి ఒప్పందం చేశామని అన్నారు.

సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు కోసం రైతులు భూమి ఇవ్వడానికి ముందుకు వస్తే ప్రతి సంవత్సరం 35 వేల రూపాయలు లీజు ఇస్తామని చెప్పారు. ఆర్టిసి సంస్థకు అద్దె బస్సులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి వ్యాపారంలో మహిళలను భాగస్వామ్యం చేసేలా పరిశ్రమ పార్కుల్లో మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పిస్తున్నామని, అదే విధంగా ఎం.ఎస్.ఎం. ఈ పార్కులు ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

మహిళా సంఘాల సభ్యులకు 2 లక్షల రూపాయల లోన్ బీమా, 10 లక్షల రూపాయల ప్రమాద బీమా కార్యక్రమం చేపట్టిందని అన్నారు. పాఠశాల ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి సరఫరా చేస్తున్నామని, మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ ప్రతి మండలంలో అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

బహుళ సార్ధక ప్రాజెక్టుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. 20 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బీ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి. దివ్య మాట్లాడుతూ అందుకున్న విజయం అందరికి పంచుద్దాం అనే నినాదంతో మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్చాలని, 60 సంవత్సరాలు దాటిన వారు ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దివ్యాంగ సంఘం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నారని అన్నారు. గత ఏడాది కంటే 2024-25 సంవత్సరంలో 6 వేల కోట్లు అధికంగా రుణాలు తీసుకున్నా రని అన్నారు. ప్రతి గ్రూప్ కు 5 లక్షల వరకు వడ్డీ ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుందని అన్నారు. ప్రతి నెలా మహిళా సంఘాల సభ్యులు సమావేశం నిర్వహించాలని అన్నారు.

ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు ఆరోగ్యంగా మహిళలు బలోపేతం కావాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు, సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించాలని అన్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏకరూప దుస్తులు కుట్టడం, ఆర్టిసికు అద్దె బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, షీ రాక్స్ సెంటర్, స్త్రీ టీ స్టాల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్నామని అన్నారు. మధిర నియోజకవర్గంలో 4 వేల 800 పైగా ఉన్న మహిళా సంఘాలకు 9 కోట్ల 80 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. చింతకాని మండలంలో ఎంపికైన 539 ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు నేడు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వెంటనే గ్రౌండింగ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన నుంచి గృహ ప్రవేశం వరకు ప్రభుత్వ యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందుతుందని, ఇసుక కూడా ఉచితంగా కేటాయిస్తామని అన్నారు.

కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ వడ్డీలేని రుణాల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో మరోసారి డిప్యూటీ సీఎం ప్రవేశపెట్టారని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో డిప్యూటీ సీఎం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు.

అనంతరం మధిర నియోజకవర్గంలోని 4590 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 93 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేయగా, అందులో చింతకాని మండలం 964 మంది సభ్యులకు ఒక కోటి 22 లక్షలు, బోనకల్ మండలం 853 మంది సభ్యులకు 95 లక్షలు, ముదిగొండ మండలం 1088 మంది సభ్యులకు ఒక కోటి 42 లక్షలు, ఎర్రుపాలెం మండలం 918 మంది సభ్యులకు ఒక కోటి 33 లక్షలు, మధిర మండలం 767అని సభ్యులకు ఒక కోటి రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను అందుకున్నారు.

మధిర నియోజకవర్గానికి చెందిన 40 మంది స్వయం సహాయక సభ్యులకు చెందిన లోన్ భీమా 36 లక్షల 21 వేల వంద రూపాయల చెక్కును, బోనకల్ మండలం లబ్ధిదారునికి 10 లక్షల ప్రమాద భీమా చెక్కులను, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, చింతకాని మండల ఎంపీడీఓ సి.హెచ్. శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# భట్టి విక్రమార్క క్షమాపణ చెప్పాలి

## ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్,బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు





**ఖమ్మం టౌన్, 14 జులై (కెరటం న్యూస్):** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా నియమితుడైన రామ్‌చందర్ రావుపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేసిన విమర్శలు, రోహిత్ వేముల ఘటనను ఆధారంగా తీసుకుని పెట్టిన ఆరోపణలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. అయితే ఖమ్మంలో బీజేపీ కార్యకర్తలు బహిరంగంగా వీటికి వ్యతిరేకంగా తిరుగుబాటు పలికారు. ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమం అంబేద్కర్ విగ్రహం ఎదుట రాజకీయ ఉగ్రతను కలిగించింది. నేతల ఘాటు వ్యాఖ్యలు, పోలీసులు అరెస్టులు చేసిన తీరుతో ఈ అంశం మరింత రసవత్తరంగా మారింది. దళిత గౌరవం, రాజ్యాంగ విలువలు, పార్టీలు చెప్పే మాటల వెనక ఉన్న నిజాయితీపై ఈ సంఘటన తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్, గంటేల విద్యాసాగర్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ ఆల్లికా అంజయ్య, పాలేరు అసెంబ్లీ కన్వీనర్ నున్న రవికుమార్, రీగల్ ప్రతాప్, చిన్ని కృష్ణ కందుల శ్రీకృష్ణ, తగరం శ్రీనివాస్, వీరెల్లి రాజేష్, విజయరెడ్డి, మంద సరస్వతి ,మణి, రుద్ర ప్రదీప్, బోయినపల్లి చంద్రశేఖర్, నకరికంటే సతీష్, శాసనల సాయిరాం, ఈదుల వీరభద్రం, గడీల నరేష్, ధనేకుల నారాయణ, దార్ల మల్లేశ్వరి, గుత్తా వంశీ, పమ్మి అనిత, జ్వాల తదితరులు పాల్గొన్నారు.